ప్రజాశక్తి
గురువారం 17 నవంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ధర్నా నిర్వహిస్తున్న మృతుడి బంధువులు

పెద్దిరాజుది ఆత్మహత్య కాదు హత్యే..

- మృతుడి కుటుంబ సభ్యుల ఆరోపణ
- మృతదేహంతో ధర్నా

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకిలో ప్రేమజంట మంగళవారం ఆత్మహత్య పాలడ్పిన ఘటన పాఠకులకు తెలిసిందే. అయితే ప్రేమికులది ఆత్మహత్య కాదని పెద్దిరాజును దారుణంగా హింసించి చంపారంటూ ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు బంగ్లారోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మృతదేహంతో బుధవారం ధర్నా నిర్వహించారు. దీంతో ట్రాఫిక్‌ను తీవ్ర అంతరాయం కలిగింది. పెద్దిరాజును హత్య చేసిన ప్రేమికురాలి తల్లిదండ్రులను బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి ధర్నా విరమించాలని ఆందోళనకారులకు సూచించినప్పటికీ వారు వినలేదు. దీంతో డిఎస్‌పి శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. పెత్తం దారులు తమ బిడ్డను చంపారని మృతుడి తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వసంతరావు, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా?

- ఇరిగేషన్‌శాఖ అధికారుల తీరుపై జడ్‌పి ప్రజాప్రతినిధుల ధ్వజం
- గుండ్లకమ్మ ప్రాజెక్టు మరమ్మతులపైనా సభ్యుల తీవ్ర అసంతృప్తి
- సోమశిలనీరు వృథాగా పోతున్నా వినియోగించుకోలేదన్న ఎమ్మెల్సీ విఠపు
- సమావేశానికి అరకొరగా హాజరైన ఎమ్మెల్యేలు

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్వహణలో నిర్లక్ష్యం వల్లనే గేట్లు దెబ్బతినిన్నాయని?కేవలం అధికారుల తీరు వల్లే ఇలా జరిగింది? ఈఏడాది రైతులకు నీరివ్వగలమా? ఎప్పటిలోపు మరమ్మతులు చేపడతారు? టిడిపి నేతలు ఈఏడాది రైతులకు నీరు అందదని ప్రాపగాండ చేస్తున్నారని జడ్‌పి సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు ఇరిగేషన్ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జడ్‌పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జడ్‌పి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున, కలెక్టర్ దినేష్‌కుమార్ హాజర య్యారు. ప్రారంభంలోనే ఇరిగేషన్‌శాఖపై చర్చ ప్రారంభమైంది. చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు గుండ్లకమ్మప్రాజెక్టు మరమ్మతులపై మాట్లాడారు. ఈ ఏడాది రైతులకు నీరివ్వగలమా?లేదా? స్పష్టంగా చెప్పాలని ఎమ్మెల్సీ విఠపుబాలసుబ్రమణ్యం కోరారు. సోమశిల రిజర్వాయర్‌లో నీరు వృథాగా ఉన్నా రాళ్లపాడుకు తరలించుకోలేక పోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కరణం బలరాం మాట్లాడుతూ గుండ్లకమ్మ గేట్లు మరమ్మతులపై గందరగోళంగా ఉందని, ఇప్పటి వరకూ చేసిన పనులు ఎంత వరకు జరిగాయన్నారు. ఎంత మేరకు నీటిని నిల్వచేయగలమని ఆయన ప్రశ్నించారు. ఎప్పుడో ప్రారంభంలో పెట్టిన గేట్లను ఇప్పటి వరకూ పట్టించుకోనందునే దెబ్బతిన్నట్లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే గుండ్లకమ్మ గేట్లు దెబ్బతిన్నాయని, ఈఏడాది నీటిని ఇస్తామా? లేదా? ▶ 2లో

పక్కా గృహాల నిర్మాణానికి చర్యలు

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

మాట్లాడుతున్న రాజ్య సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

ప్రజాశక్తి-రేపల్లె

నిరుపేదలు స్వేచ్ఛగా జీవించేలా పక్కా గృహాల నిర్మాణా నికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు తెలిపారు. రేపల్లె పట్టణం ఇసుకపల్లి 18వ వార్డు అరుంధతి నగర్‌లోని 143 ఎస్‌టి యానాది కుటుంబాలకు విఆర్‌ఒ సంస్థ సహకారంతో నిర్మిస్తున్న గృహాలకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి మోపిదేవి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు చేస్తుందని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న విఆర్‌ఒ సంస్థను ఆయన అభినందించారు. రేపల్లె పట్టణంలో 63 ఎకరాల భూమిని కొనుగోలు చేసి పేదల పక్కా గృహాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. జగనన్న కాలనీలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనకు రూ.150 కోట్లు వెచ్చించినట్లు ఆయన వివరించారు. గత సునామీ దుర్ఘటన నాటి నుంచి రేపల్లె నియోజకవర్గంలో 3,700 పేద కుటుంబాలకు విఆర్‌ఒ సంస్థ సహకారంతో గృహాలు నిర్మించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ జగనన్న కాలనీలలో పేదలు నిర్మించుకుంటున్న పక్కా గృహాల కోసం ప్రభుత్వం ముందుగానే మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆమె వివరించారు. జిల్లాలో 60 వేల పేద కుటుంబాలకు ఇంటి స్థల పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. జగనన్న కాలనీల్లో విద్యుత్, రహదారులు, తాగునీటి సమస్య రాకుండా పక్కా ప్రణాళికతో మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నట్లు వివరించారు. ఆర్‌డిఒ పార్థసారథి మాట్లాడుతూ ప్రైవేట్ రియల్ ఎస్టేట్ మాదిరిగా జగనన్న కాలనీలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఫాదర్ వేలంగిణి మాట్లాడుతూ యానాదుల అభ్యున్నతి కోసం విఆర్‌ఒ సంస్థ నిరంతరం పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం 3వ వార్డు మున్సిపల్ హైస్కూల్‌లో నాడు-నేడు పథకంలో భాగంగా రూ.1.4 లక్షలతో పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 11వ వార్డు మున్సిపల్ హైస్కూల్‌లో నాడు-నేడు పథకంలో భాగంగా రూ.1.44 లక్షలతో పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఎబిఆర్ కాలేజీ గ్రౌండ్)లో నాడు-నేడు పథకంలో భాగంగా రూ.82 లక్షలతో పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టా మంగ సుబ్బారావు, హౌసింగ్ అధికారి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, తహశీల్దారు కె. వీరవసంత రావు, 3వ వార్డు కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, 6వ వార్డు ఇన్‌ఛార్జి అకిశెట్టి నాగరాజు, పబ్లిక్ హెల్త్ డిఇ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్త, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమార్కులపై పీడీ చట్టం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో యథేచ్ఛగా సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ తరలింపులకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా అధికారులు పిడి చట్టం కింద నమోదు చేసి జైలుకు పంపే చర్యలకు శ్రీకారం చుట్టారు. బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుంచి గడచిన ఆరు నెలల కాలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి 111 (6ఏ) కేసులు నమోదు చేశారు. 4,162 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. 15 వాహనాలను సీజ్ చేశారు. 62 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ అధికారం అండగా భారీ ఎత్తున పేదల బియ్యం అక్రమంగా తరలిస్తూ బడా స్మగ్లర్ల లాగా ఎదిగిన వారిని గుర్తించి వారిపై పీడి యాక్ట్ పెట్టి కఠిన చర్యలకు పూనుకున్నారు. పట్టుబడిన పేదల బియ్యం స్వాధీనం చేసుకుని 6ఏ కేసు నమోదు చేస్తున్నారు. సదరు వాహనాలను సీజ్ చేస్తున్నారు. నిందితులపై కేసులు నమోదు చేస్తున్నారు. అయినా సరే బియ్యం రవాణా అక్రమార్కులు ఎక్కడా వెనుకడుగు వేయడం లేదు. అధికార పార్టీ నేతల అండతో పాటు రేషన్ బియ్యం అక్రమ రవాణాలో పెడుతున్న కేసులు చాలా సాధారణమైనవి కావడంతో కేసులు నమోదు అయిన కొద్ది రోజులకే అక్రమార్కులు వాటి నుంచి బయట పడుతున్నారు. పట్టుబడిన వాహనాలను విడిపించుకుంటున్నారు. తిరిగి యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. రేషన్ బియ్యం అక్రమార్కులపై పెడుతున్న కేసుల వల్ల వారికి పెద్దగా ఇబ్బంది గాని, నష్టం కాని ఉండడం లేదు. కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో ఉన్న ఒక రైస్ మిల్లులో వరుసగా రెండు నెలల్లో జరిపిన దాడుల్లో అక్కడ 985 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. రేషన్ బియ్యం మిల్లులో ఆడించగా వచ్చిన 289 బస్తాల నూకలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. ఇలా వరుసగా అధికారులు దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నా ఏమాత్రం జంకకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. 6ఏ కేసుల్లో పెడుతున్న సెక్షన్ల వల్ల పెద్దగా రేషన్ అక్రమార్కులకు ఇబ్బంది ఏమీ ఉండడం లేదు. కొన్ని సందర్భాల్లో వారి మీద పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు పెట్టినా వెంటనే బెయిల్ ఇస్తున్నారు. అక్రమార్కులు జైలుకు వెళ్లడం అనేది బహు అరుదుగా జరుగుతుంది. ఇలాంటి నేపథ్యంలో క్రమం తప్పకుండా రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై పిడి చట్టాన్ని ప్రయోగించనున్నట్లు డిఎస్‌వో విలియమ్స్ తెలిపారు.

పర్చూరు వద్ద రేషన్ బియ్యం పట్టుకున్న జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు (ఫైల్)

ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా?

(మొదటిపేజీ తరువాయి)

అనేదీ స్పష్టత లేదని సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారుల తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. టిడిపి నేతలు ప్రాజెక్టును సందర్శించి ఈఏడాది నీరివ్వలేరని ప్రాపగాండ చేస్తున్నారని, ఇది నిజమేనా? అని అడిగారు. నివేదికల్లో ఇచ్చిన సమాచారం కూడా సక్రమంగా లేదన్నారు. డిశంబరు నాటికి గేట్లు మరమ్మతులు పూర్తి చేస్తామని, దెబ్బ తిన్నగేట్లకు తాత్కాలికంగా అడ్డం పెట్టి 3 టిఎంసిల వరకూ నీటిని నిల్వచేస్తామని ఇరిగేషన్ అధికారులు సమాధానం చెప్పారు. ప్రస్తుతం 1.7 టిఎంసిల నీరు నిల్వ ఉందన్నారు. అధికారుల సమాధానంపై సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి జోక్యం చేసుకుని మాట్లాడుతూ జిల్లాలోని వెలుగొండ, గుండ్లకమ్మ, ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. మంత్రి మేరుగనాగార్జున సమాధానం ఇస్తూ గుండ్లకమ్మ వ్యవహారం సిఎం దృష్టికి తీసుకుపోతామన్నారు. ఇరిగేషన్‌ప్రాజెక్టులపై ప్రత్యేక సమావేశం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ చెరువుల నిర్వహణకు నిధులు ఇవ్వాలని కోరారు. వెలిగండ్ల జడ్‌పిటిసి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ పనులు పూర్తిచేసి ఏడాదిన్నరైనా బిల్లులు రాలేదన్నారు. చెరువులు తెగిపోయినా మరమ్మతులు చేపట్టడం లేదని పలువురు ఎంపిపిలు, జడ్‌పిటిసిలు ఆందోళన వ్యక్తంచేశారు. మోపాడు రిజర్వాయర్ మరమ్మతులు సరిగా జరగడంలేదని పామూరు ఎంపిపి సమావేశంలో ప్రస్తావించారు. కొమరోలు, హనుమంతునిపాడు మండలాల ప్రజా ప్రతినిధులు కూడా చెరువులు మరమ్మతులు చేపట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్నిటికి నిధులు లేవని, కొన్ని పనులపై ప్రభుత్వానికి పాలనాపరమైన మంజూరు కోసం పంపామని, చేసిన పనుల తాలూకు బిల్లులు ప్రభుత్వానికి పంపామని అనుమతి రాలేదని. ఇలాంటి సమాధానాలతో ఇరిగేషన్ అధికారులు సర్దుకున్నారు. అనంతరం విద్యుత్, గృహ నిర్మాణశాఖ, విద్యాశాఖ, వైద్యశాఖలపై చర్చ సాగింది. సభ్యులు ఆయా శాఖల్లో ఉన్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు.ఇక సమావేశానికి పాలక ప్రతిపక్ష ఎమ్మెల్యేలు పలువురు గైహాజరయ్యారు.

సంక్షేమానికి పెద్దపీట: వెంకటేష్

ప్రజాశక్తి-వేటపాలెం

ప్రజలతో కరణం వెంకటేష్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పని చేస్తున్నట్లు వైఎస్‌ఆర్‌సిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. వేటపాలెం మండల కేంద్రంగా బుధవారం వేటపాలెం పంచాయతీ పరిధిలోని సచివాలయం-1లో రెండో రోజు గడపగడకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్‌ను వైసిపి నాయకులు పూలదండలతో ఎదురేగి స్వాగతం పలికారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎంవిఎస్ శర్మ, ఏపిఎం శ్రీనివాసులు, పంచాయతీ సెక్రెటరీ హరిబాబు నాయకులు అందే కృష్ణ, జిడుగు మస్తాను, షకిల్, షమీమ్, మున్నంగి అరుణ్ (మాజీ సర్పంచ్), ఖాదర్, మ్యాచెస్, అందే శ్రీను, చుండూరి మనోజ్, కరణం మురళి, ఖాజీ, బొడ్డు సుబ్బారావు, జమ్మి ప్రసాద్ రెడ్డి, ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, ఛైర్మన్ పలపోలు శ్రీనివాసరావు, కందేటి రమణ (సర్పంచ్), జంగిలి రాముడు, ఆవుల అశోక్, రొండా భరత్, మంతు, రాఘవ, బట్టు లీల (మాజీ సర్పంచ్), లేళ్ల శ్రీధర్ (మాజీ సర్పంచ్), నంగు ప్రభాకర్ రెడ్డి, గడ్డం శ్రీను, మాచర్ల ఆంజనేయులు, గట్టు మోహనరావు, పులి హరికృష్ణ, బొమ్మిడి నాగరాజు, మల్లెల రాజశేఖర్, యాతం క్రాంతి, వాసిమళ్ల బ్రదర్స్, గోలి గంగాధర్, బాంబే సురేష్ పాల్గొన్నారు.

పాలనలో ముందడుగు: మోపిదేవి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ప్రజలతో మోపిదేవి

ప్రభుత్వ పథకాల మంజూరులో, పాలనలో అవినీతి రహితంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం ఆరుంబాకలో నిర్వహించారు. అవినీతి రహితంగా, పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్న తమ ప్రభుత్వాన్ని మరల ఆదరించాలని మోపిదేవి కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్న ప్రసాద్, జడ్పిటిసి పావని ఎంపిటిసి సభ్యులు రావురి సునీత శివ నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ప్రజాశక్తి-నిజాంపట్నం

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయ అధికారి ఎన్ విజయలక్ష్మి అన్నారు. 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం నిజాంపట్నంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించేది గ్రంథాలయాలని, ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివినప్పుడే విజ్ఞానం పెంపొందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మెంబర్స్ షేక్ తాజుద్దీన్, కొల్లిపర నరసింహారావు, కొల్లిపర శ్రీనివాసరావు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బుధవారం బాపట్ల శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించామని గ్రంథాలయ అధికారి శివాజీ గణేషన్ తెలిపారు. నేటి సమాజంలో డిజిటల్ లైబ్రరీల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏవివి హైస్కూల్, బాపట్ల పబ్లిక్ స్కూల్, జమ్స్ హైస్కూల్, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, జడ్పీ హైస్కూల్ నందిరాజు తోట, జిల్లెల్లమూడి హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంతమాగులూరు: సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల మూడో రోజు సందర్భంగా బుధవారం నాడు గ్రంథాలయ ఉద్యమాలలో పాలుపంచుకున్న గ్రంథాలయ పితామహులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు తదితర మహనీయుల చిత్రపటాలకు, గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల ఆవశ్యకత గురించి పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పిఆర్ సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థిరాస్థి వేలం ప్రకటన

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP.No.214/2019

In

OS No.394/2017

బొబ్బాల వెంకటేశ్వర్లు ....DHR

వర్సెస్

బొడ్డు కోటేశ్వర రావు ...... JDr

యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తేది. 05-12-2022 ఉదయము 10.00 గంటల నుండి సాయంత్రము 5.00 గంటల లోపు పై కోర్టువారి ఎదుట వేలం వేయబడును. కొనుగోలు దారులు పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ - మడనూరు గ్రామ పంచాయతి - మడనూరు గ్రామం సర్వే నెం.540 - 2396 చ.అ.లు లేక 266.2 చ.గ.ల విస్తీర్ణంనకు హద్దులు:

తూర్పు : రోడ్డు

దక్షిణం : చల్లాపల్లి పెద కొండయ్య మరియు ఇతరుల ఆస్తులు

పడమర : గడిబాతినివెంకట సుబ్బయ్య భూమి

ఉత్తరం : మేడబలిమి యానాదమ్మ ఇల్లు

D.H.R **విలువ రూ : 2,60,000/-**

అమీనా విలువ రూ : 6,25,000/-

వేలం వాయిదా తేదీ : 05-12-2022

తదుపరి వాయిదా : 12-12-2022

NB : పై ఆస్తిని తేది 05-12-2005 దస్తావేజు నెం : 7640/2005రున J.D. R అయిన బొడ్డు కోటేశ్వర రావు గారికి వ్రాయించి ఇచ్చిన అస్వాధీన తాకట్టు దస్తావేజులకు లోబడి వేలం జరుగును.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //

ఒంగోలు **ఇట్లు**

తేది.16-11-2022 శ్రీ పంగులూరి గోవిందయ్య

D.H.R తరపు అడ్వకేటు, ఒంగోలు

Enroll No: 943/1987

నోటీస్

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు

I.A.No.437/2022 in

I.A.No. 512/2018 in

O.S.No.261/2018

Between:

1) శిఖాకొల్లి రామక్రిష్ణదాస్ (Died)

2) శిఖాకొల్లి కనకదుర్గాదేవి

3) జూలూరు నాగలక్ష్మి ....పిటీషనర్స్ / వాదులు

మరియు

1) పాతూరి శ్రీనివాసరావు (Died)

2) పాతూరి రమాదేవి W/o. శ్రీనివాసరావు

3) పాతూరి మాధవి D/o శ్రీనివాసరావు

4) పాతూరి మధు S/o. శ్రీనివాసరావు

.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

R2 to R4 resident of D. No. 32-54-652. పవర్ ఆఫీసు ఎదురు, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై తెలుపబడిన దావా యందు 1వ రెస్పాండెంటు యెక్క పిటీషన్ షెడ్యూల్డు దాఖలా ఆస్తిని దావాతీర్పునకు ముందస్తు జప్తు చేయుటకు పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు పిటీషన్ ను I.A.No.512/ 2018 in O.S.No.261/2018 నంబరున ఇచ్చియున్నారు. తదుపరి 1వ రెస్పాం డెంటు మరణించగా 2,3,4 రెస్పాండెంట్సు లను వారసులుగా చేర్చుతూ శ్రీ కోర్టు వారి యందు పిటిషన్ దాఖలు చేయగా I.A.No.437/2022 గా నంబరు ఇచ్చి 2,3,4 రెస్పాండెంట్సులకు నోటీసు పంపుటకు ఆర్డర్ వేసియున్నారు. తదుపరి 2,3,4 రెస్పాండెంట్సులకు శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపియున్ననూ జారీకానందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు తెలియపర్చుటకు శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కావున ఈ పేపరు ప్రకటనను నోటీసుగా భావించి తేది. 28-11-2022న రెస్పాండెంట్స్ 2, 3 మరియు 4 వారలు శ్రీ కోర్టు వారి సమక్షమందు ఉ.10.30 ని.లకు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా కానీ హాజరు అయి తమకేమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవలయును లేని యెడల తమ పరోక్షమున తీర్మానింపబడును.

ఒంగోలు

తేది. 16-11-2022

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //

ఇట్లు,

పిట్టల లక్ష్మయ్య, బి.కాం., బి.యల్.,

అడ్వకేట్,

ఒంగోలు-523 002, ప్రకాశం జిల్లా,

ఫోన్ : 9848835099

OFFICE OF THE EXECUTIVE ENGINEER, APEWIDC, GUNTUR

బహిరంగ వేలం ప్రకటన

వేలంపాట నోటీసు నెం.2/డిబి/ఎ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి./2022-23, తేది : 16-11-2022

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా బాపట్ల మండలం, పూండ్ల గ్రామంలోని పూండ్ల శాఖా గ్రంథాలయ భవనము ఉన్నది ఉన్నట్లుగా పడగొట్టి దానిలో మెటీరియల్స్ తీసుకొని పోవు నిమిత్తం ది. 29-11-2022 ఉదయం 11-00 గం.లకు బహిరంగ వేలము నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనదలచిన వారు వేలం ప్రాసెసింగ్ రుసుము రూ.1,180/- (GSTతో కలిపి) సొమ్మును The Executive Engineer, APEWIDC, Guntur, వారిపేరున డి.డి.రూపంలో తేది 28-11-2022వ తేదీ సాయంత్రం 4.00 గం.లలోపు చెల్లించిన వారు మాత్రమే వేలము పాటలో పాల్గొనుటకు అర్హులు కాగలరు. అర్హత పొందిన వారు రూ.2,000/- ధరావత్తు సొమ్మును The Executive Engineer, APEWIDC, Guntur, వారి పేరున డిడి రూపంలో తేది : 29-11-2022వ తేదీ ఉదయం 10-00 గం.ల లోపు చెల్లించి వేలము షరతులకు లోబడి పాటలో పాల్గొనవలెను.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్,

ఎ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి., గుంటూరు.

IN THE COURT OF THE 1ST ADDL. DISTRICT JUDGE::GUNTUR

I.A 1365/2017 in O.S.No.17/2016

Between:

Irukalapati Annapoorna and 8 others ...Plaintiff

And

Kankanampati Venkata Prasad and 5 others ...Defendants

R-10: Kolla Pavani, W/o. Katta Gowtham Krishna, Hindu, Aged about 31 years, Agriculturist, Plot No.203, Supriya Home, Chirala Town, Prakasam District.

R-15: Daggumalli Jaya Sai Venkatesh, S/o. Late Venkata Rambabu Rao, Hindu, Aged About 30 years, D.No.56-4-41/1, Patamata High School Road, Vijayawada City,Krishna District.

పై నెంబరు ఐ.ఎ. లో రెస్పాండెంట్లు, ప్రపోజ్డ్ పార్టీస్ అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.23-11-2022కి వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10-30 గం॥లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది:23-11-2022

కె.వసంత్ కుమార్,

అడ్వకేట్,గుంటూరు.

IN THE COURT OF THE 1ST ADDL. DISTRICT JUDGE::GUNTUR

I.A 1366/2017 in O.S.No.17/2016

Between:

Irukalapati Annapoorna and 8 others ...Plaintiff

And

Kankanampati Venkata Prasad and 5 others ...Defendants

R-10: Kolla Pavani, W/o. Katta Gowtham Krishna, Hindu, Aged about 31 years, Agriculturist, Plot No.203, Supriya Home, Chirala Town, Prakasam District.

R-15: Daggumalli Jaya Sai Venkatesh, S/o. Late Venkata Rambabu Rao, Hindu, Aged About 30 years, D.No.56-4-41/1, Patamata High School Road, Vijayawada City,Krishna District.

పై నెంబరు ఐ.ఎ. లో రెస్పాండెంట్లు, ప్రపోజ్డ్ పార్టీస్ అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.23-11-2022కి వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10-30 గం॥లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది:23-11-2022

కె.వసంత్ కుమార్,

అడ్వకేట్,గుంటూరు.

యంత్రాలతో వ్యవసాయం లాభదాయకం: ఎడిఎ

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోబుధవారం బాపట్ల జిల్లా స్థాయి లో మెలైన వ్యవసాయ పద్ధతులు మరియు ధ్రువీకరణపై క్లస్టర్ స్థాయి రైతులకు సామర్థ్యం పెంపు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రారంభోపన్యాసం మండల వ్యవసాయ అధికారి సత్యానంద్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోనే ప్రయోగాత్మకంగా ఇటువంటి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం తొలిసారని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు వచ్చే సంవత్సరం ఖరీఫ్ మరియు రబీ సీజన్ లలో కూడా కొనసాగుతాయని అన్నారు. రైతులకు ఉపయోగపడే ఇలాంటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి పిట్టలవానిపాలెం మండలం ను ఎంచుకున్నందుకు జిల్లా వ్యవసాయాధికారి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఎడిఎ లక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన



రైతులకు సర్టిఫికెట్లు అందిస్తున్న మండల అధ్యక్షుడు బాజీ

అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పట్ల రైతులకు అవగాహన కలుగుతుందని, రైతులకు ఎంతో ఉపయుక్తంగా వుంటాయని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా పరిమితికి మించి విచక్షణ రహితంగా పురుగు మందులను వాడరాదని రైతులకు సూచించారు. జిల్లా వనరుల కేంద్రం నుంచి వచ్చిన ఎడిఎ కెవి శ్రీనివాసరావు మాట్లాడుతూ మేలైన వ్యవసాయ ధ్రువీకరణ పద్ధతుల గురించి వివరించారు. వేటపాలెం మండల వ్యవసాయాధికారి కాశీ విశ్వనాథ్ రైతుల చేత బృంద విన్యాసాలు చేయించారు. పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్, ఏజీ కాలేజ్ క్యాంపస్, బాపట్ల నుంచి వచ్చిన సైంటిస్ట్ డాక్టర్ వాసుదేవరావు పంట కోత తదనంతర యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. లాం ఫార్మ్ నుంచి విచ్చేసిన సీనియర్ శాస్త్రవేత్త రజని మామిడి, ఇతర ఉద్యాన పంటలపై వచ్చు వివిధ చీడపీడల గురించి, వాటి నివారణ పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాజీ, ఉపాధ్యక్షులు రామరాజు ఏఓ (టెక్నికల్) కల్పన, ఏఇఓలు సుదర్శన్, పావని, గ్రామ వ్యవసాయ సహాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

వెంటాడిన మృత్యువు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

చెరుకూరులో విషాద ఛాయలు

ప్రజాశక్తి-పర్చూరు

ఆదాం, యాకోబు (ఫైల్ ఫొటోలు)

పొట్టకూటి కోసం వలస వెళ్లిన కూలీలు ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన పొట్టి శ్రీరాములు జిల్లా కావలి సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పర్చూరు మండలం చెరుకూరు ఎస్సీ కాలనీకి చెందిన 27 మంది కూలీలు వ్యవసాయ పనుల కోసం నెల్లూరు జిల్లా నాయుడు పేటకు వెళ్లారు. వెళ్లేటప్పుడు నాయుడుపేట దగ్గరలో చిన్న రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మేస్త్రీ బొల్లాపల్లి రాంబాబుకు తీవ్రగాయాలయ్యాయి. అతనిని స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారు. శకునం బాగాలేదని మిగిలిన కూలీలంతా తిరుగు ప్రయాణమయ్యారు. కావలి వద్ద కాలకృత్యాలు తీర్చుకునేందుకు జాతీయ రహదారి పక్కన ఆపారు. నలుగురు మాత్రమే కిందకి దిగారు. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఆగిఉన్న మినీ లారీని బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్నవారంతా జాతీయ రహదారిపై చెల్లాచెదురుగా పడిపోయారు. వీరు ప్రయాణించే లారీ కొద్ది దూరంలో బోల్తా కొట్టింది. ప్రమాదాన్ని చూసిన కూలీల హాహాకారాలు మిన్నంటాయి. క్షతగాత్రులందరినీ పక్కకు లాగారు. వారిలో కొండమూరి ఆదాం(43), డక్కుమళ్ల యాకోబు (48) అక్కడికక్కడే మృతిచెందారు. 13 మంది మహిళలకు తీవ్రగాయాలవటంతో కావలి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చెరుకూరుకు తరలించారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను చూసి అందరూ గుండెలు బాదుకునేలా రోదించారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ మాకు సాయం చేయలేదని రోదించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

పరిశుభ్రమైన సమాజం కోసం పని చేయాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

పరిశుభ్రమైన సమాజం కోసం ప్రజలందరూ పని చేయాలని బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ విమల బీర అన్నారు. బుధవారం ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో భాగంగా రెండోరోజు మండలంలోని బేతపూడి గ్రామంలో విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు ప్రధాన రహదారులు, వీధులు శుభ్రపరిచారు. రోడ్లకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు. ప్రజల్లో చైతన్యం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఈటీ సాంబశివరావు, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నాగ అంజిరెడ్డి పాల్గొన్నారు.

లెప్రసీ సర్వేలో అనుమానిత కేసు

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆరోగ్య కార్యకర్తలు లెప్రసీ (కుష్టు వ్యాధి) సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కుష్టు వ్యాధి సర్వే డిసెంబర్ 5వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. లెప్రసీ సర్వేలో ఒక అనుమానిత కేసును గుర్తించామని పేర్కొన్నారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, శరీరంపై రాగి రంగు మచ్చలు, పొడలు, లావుగా మారిన, నొప్పితో కూడిన నరములు, కాళ్ల లేదా చేతుల్లో కండరాల బలహీనత, చేతులు, పాదాలలో నొప్పిగా అనిపించని పుండ్లు, పూర్తిగా మూసుకోలేని కళ్ళు, మందంగా మారిన చెవి తమ్మెలు, చర్మంపై చెవి తమ్మెలపై బుడిపెలు ఉండటం.. ఈ లక్షణాలు ఏమైనా ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సంప్రదించాలని వైద్య అధికారులు కోరారు. కుష్టు వ్యాధికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు ఉన్నాయని, వాటిని ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున, సిహెచ్ఓ భారతి, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఎమ్మెల్ హెచ్‌పిలు, ఆశాలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు

స్పేస్ సైన్స్ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-వేటపాలెం

ఇంగ్లీష్‌లో స్పేస్ సైన్స్ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పుస్తకాన్ని తమ కళాశాలలో ఇసిఇ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ అందె మురళి వర ప్రసాదరావు రచించినట్లు చెప్పారు. స్పేస్ సైన్స్‌పై అవగాహన, ఇస్రో చరిత్ర, ప్రయోగించిన రాకెట్లు, ప్రయోగాలు, శాటిలైట్స్ వివరాలు పుస్తకంలో పొందుపర్చినట్లు తెలిపారు. కొన్ని చాప్టర్స్‌ను తెలుగు నుంచి ఇంగ్లీష్ భాషలోకి కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఆర్ఎన్‌డి లక్ష్మి అనువదించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ మొయిద వేణుగోపాలరావు, రచయిత ప్రసాదరావు, లక్ష్మి పాల్గొన్నారు.

పిడిసిసి సేవలను ప్రజలకు చేరువ చేయాలి: సిఇఒ

ప్రజాశక్తి-చీరాల

మాట్లాడుతున్న పిడిసిసి బ్యాంక్ సిఇవో సత్యవతి

ఆర్థిక సంవత్సరం చివరి నాటికి బాపట్ల జిల్లా పిడిసిసి బ్యాంక్ ప్రాంతీయ శాఖ పరిధిలోని ఎనిమిది బ్యాంకుల ద్వారా బ్యాంకు సేవలను ప్రజలకు చేరువ చేసి తద్వారా నాలుగు వేల కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు జరిగేలా లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు బాపట్ల జిల్లా పిడిసిసి బ్యాంక్ సిఇవో సత్యవతి పేర్కొన్నారు. వేటపాలెం మండలం కొత్తపేటలోని బాపట్ల జిల్లా పిడిసిసి బ్యాంక్ ప్రాంతీయ శాఖ కార్యాలయంలో గురువారం నాబార్డ్ ఆధ్వర్యంలో బిజినెస్ డెవలప్‌మెంట్‌పై బ్యాంకు రీజనల్ పరిధిలోని బ్యాంకు మేనేజర్లు, సూపర్‌వైజర్లు, పిఏసిసి బ్యాంకు సిఇఓ సత్యవతి, నాబార్డ్ అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ప్రాంతీయ శాఖ పరిధిలోని ఎనిమిది బ్యాంకుల ద్వారా ఇప్పటికే 938 కోట్ల రూపాయల మేర వ్యాపార లావాదేవీలు జరిపామన్నారు. వ్యవసాయ సంఘాల రుణాలు, ప్రభుత్వ అనుబంధ పథకాల రుణాల మంజూరుతో పాటుగా రుణాల రికవరీపైన దృష్టి సారించినట్లు తెలిపారు. అలాగే బ్యాంక్ సిబ్బందికి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరించారు. అనంతరం నాబార్డ్ డిడిహెచ్ కార్తీక్ మాట్లాడుతూ నా బార్డ్ ద్వారా చేపల పెంపకం, సోలార్ యూనిట్స్, మినీ రైస్ మిల్స్, గోబర్ గ్యాస్ తదితర వ్యాపారాలకు రాయితీ ద్వారా రుణాలు పొందవచ్చని అన్నారు. సమావేశంలో రీజనల్ కార్యాలయ జీఎం రాఘవయ్య, మేనేజర్లు యుశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెయ్య దూడల ఉత్పత్తి పథకం ఉపయోగకరం

ప్రజాశక్తి-రేపల్లె

పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్

పెయ్య దూడల ఉత్పత్తి పథకాన్ని పశు పోషకులు అంతా సద్వినియోగం చేసుకోవాలని రేపల్లె మండలం తుమ్మల గ్రామం పశువైద్యాధికారి డాక్టర్ ఏ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి పశుసంవర్ధక శాఖ ప్రవేశపెట్టిన రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆడ పెయ్యల ఉత్పత్తి పథకం పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ రెవల్యూషన్ మాదిరిగా మిల్క్ రెవల్యూషన్ రావాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాడి పశువులను మరింతగా ఆదరించి పాల ఉత్పత్తులు పెంచాలన్నారు. పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి చేసేటప్పుడు రాష్ట్రీయ గోకుల్ మిషన్ అందిస్తున్న కృత్రిమ గర్భోత్పత్తి ఇంజక్షన్లను ఎదకు వచ్చిన పశువులకు ఇచ్చినట్లయితే వాటి ద్వారా 90 శాతం వరకు ఆడ దూడలు పుట్టే అవకాశం ఉందని అన్నారు. దీని కోసం వాడే ఇంజక్షన్ ఖరీదు రూ.1350 కాగా, రైతులు రూ.500 చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ 108 తరహాలోనే, పశువుల కోసం 1962 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసిందన్నారు. మహిళా సంఘాలు, స్వయం సహాయక గ్రూపులు పాల ఉత్పత్తిదారుల సంఘాలు ఎన్జీవో సంఘాలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రవీణ్ కుమార్ కోరారు.

మంత్రి విడదల రజినితో సూరగాని లక్ష్మి నరసింహారావు దంపతులు

మంత్రి రజినిని కలిసిన సూరగాని దంపతులు

ప్రజాశక్తి-చీరాల

బీసీ మహిళల అభివృద్ధికి బీసీ సేన మహిళా అధ్యక్షురాలు సురగాని లక్ష్మి అహర్నిశలు కృషి చేసి వారి అభివృద్ధికి బాసటగా నిలవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ఇటీవల బీసీ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన సూరగాని లక్ష్మి, నరసింహారావు దంపతులు గుంటూరు జిల్లా అధ్యక్షులు గోలి నాగ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచాల కిషోర్, మంగళగిరి పట్టణ యువజన అధ్యక్షుడు మొసగాల వెంకటప్రసాద్ ఇతర నేతలతో మంత్రి రజినిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు విద్య ఉద్యోగ రాజకీయ స్వయం ఉపాధి రంగాలలో ముందు ఉండేలా వారి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలని కోరారు. బీసీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల దిశ నిర్దేశ భవిష్యత్తు ప్రణాళిక గురించి ఆమె కొద్దిసేపు చర్చించారు. అనంతరం పదవి బాధ్యతలు చేపట్టిన సూరగాని లక్ష్మీను మంత్రి రజినీ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీసీ నేతలు మునగాల వెంకటప్రసాద్, ప్రధాన కార్యదర్శి గండికోట శ్రీకాంత్, వంటి పులి సుధాకర్, బాపనపల్లి అశోక్ తదితరులు ఉన్నారు.

జంట నగరాలుగా బాపట్ల-చీరాల: కరణం వెంకటేష్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న కరణం వెంకటేష్

నూతనంగా జిల్లా కేంద్రంగా ఏర్పాటు అయిన బాపట్ల పక్కనే ఉన్న చీరాల పట్టణాలు రానున్న కాలంలో జంటనగరాలుగా అభివృద్ధి చెందుతాయని చీరాల నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా బాపట్లలో బుధవారం విలేఖర్లతో జరిగిన ఆత్మీయ సమావేశంలో వెంకటేష్ మాట్లాడారు. ఇప్పటికే చీరాల, బాపట్ల పట్టణాలు దాదాపు కలిసి పోయాయని, భవిష్యత్‌లో రెండు పట్టణాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసం మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతితో కలిసి తాము ముందుకు సాగుతామని వెంకటేష్ అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మందికి పక్కా గృహాలు నిర్మించడం చిన్న విషయం కాదని కరణం వెంకటేష్ అన్నారు. ఇళ్ల నిర్మాణాలు, నవరత్నాల పథకం అమలు ద్వారా ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి ఓర్చుకోలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో వైసిపి బాపట్ల పట్టణ పార్టీ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చందలూరు హైస్కూల్లో ఇంటర్నెట్ ఫెసిలిటీ సెంటర్‌ని ప్రారంభిస్తున్న జిల్లా ఉప విద్యా శాఖాధికారి కిరణ్‌కుమార్

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

ప్రజాశక్తి-పంగులూరు

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి అత్తోట కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం పంగులూరు మండలం లోని బూదవాడ, చందలూరు, గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కిరణ్ కుమార్ పరిశీలించారు. చందలూరు హైస్కూల్‌కు, అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వడ్డవల్లి వీరనారాయణ అందించిన, ఇంటర్నెట్ ఫెసిలిటీని కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చందలూరు హైస్కూల్లో విద్యార్థులు ప్రతి పరీక్షల్లోనూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల కృషి కారణంగా మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు. జిల్లా స్థాయిలో చందలూరు పాఠశాలకు మంచి గుర్తింపు ఉందని, దీనిని భవిష్యత్తులో కూడా నిలుపుకోవాలని పేర్కొన్నారు. అనంతరం అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ అందించిన సహకారంతో, ఇంటర్నెట్ ఫెసిలిటీని కిరణ్ కుమార్ ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుమ్మ శ్రీనివాసరావు, దాత వడ్డవల్లి వీరనారాయణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నియోజవర్గ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య

వైసిపి యువనేత వ్యాఖ్యలకు ఖండన: టిడిపి

ప్రజాశక్తి-చీరాల

తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందని, రాబోయే ఎన్నికల్లో కుప్పంలో ఓటమి పాలు తప్పదని తమ అధినేత చంద్రబాబు యువనేత లోకేష్‌లపై చీరాల వైసిపి యువ నాయకుడు మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల అవసరా లను గుర్తించి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత టిడిపిదే అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ఇళ్ళు ఇవ్వకుండా, ఆంక్షల పేరుతో పథకాలను అందకుండా చేస్తున్నారని విమర్శిం చారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో వైసీపీకి కచ్చితంగా బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

సూరేపల్లి పొలంబడిలో ఏడిఏ హుస్సేన్

పొలంబడితో రైతులకు మేలు: ఏడీఏ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

పొలంబడితో రైతులకు అనేక విధాలుగా మేలు జరుగుతుందని రేపల్లె ఏడిఏ అక్తర్ హుస్సేన్ అన్నారు. మండలంలోని సురేపల్లి గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమం జరిగింది. రైతులు రబీలో జొన్న, మొక్కజొన్న సాగుకు ముందుగా విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర్ల విజయలక్ష్మి, ఏఓ మీరయ్య నాయకులు సత్యనారాయణ వీఏఏలు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి

తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అందరూ ఐకమత్యంతో పనిచేయాలని కోరారు. అద్దంకి పట్టణంలోని కామేపల్లి కళ్యాణ మండపంలో టిడిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం రవికుమార్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఆర్‌టిఎస్ ప్రోగాంపై ట్రైనింగ్ అవగాహన నిర్వహించారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రతిమలకు శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్, ఆర్‌టిఎస్ ప్రోగ్రాం ట్రైనర్ గుంటుపల్లి శ్రీదేవి తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి మాట్లాడుతూ జగన్ రెడ్డి విధ్వంసక, వినాశక చర్యలతో అన్నివర్గాల ప్రజలు విసుగెత్తి ఉన్నారని, వైసీపీ దుష్ట పాలనపై రాజీలేని పోరు సాగిస్తూనే ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వ అవసరాన్ని ప్రజలకు తెలియజెప్పాలని పేర్కొన్నారు. మేధావులు, విద్యావంతులు జగన్ పాలనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కంచర్ల శ్రీకాంత్ విజయం అత్యంత కీలకమన్నారు. రాష్ట్ర అభివద్ధిని కాంక్షించే పట్టభద్రులు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన జరుతుందని ఎన్నో ఆశలతో జగన్మోహన్ రెడ్డికి ఓట్లేసి గెలిపించిన నిరుద్యోగులు ప్రస్తుతం నిరుత్సాహంగా ఉన్నారన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్‌ను అమలు చేస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి, గెలిచాక ఉపాధ్యాయులను దారుణంగా మోసం చేశాడన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలని నిరసనలు చేస్తున్న టీచర్లపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నా డన్నారు. జగన్ రెడ్డిని నైతికంగా ఓడించడంలో టిడిపి ఎమ్మెల్సీ గెలుపు ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలతో రాజకీయం చేసిందని ఆరోపించారు. బులుగు సోషల్ మీడియా బ్యాచ్ అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టడానికి ఐటీడీపీ సిద్ధంగా ఉండాలని ఆర్టీఎస్ (రియల్ టైం స్ట్రాటజీ) వేదిక ద్వారా పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం, ముంపు గ్రామ ప్రజల సమస్యలను టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేస్తామని తెలిపారు. వైసిపి నేతలు గ్రామాల్లో ఓట్లు తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని, బూత్ ఇన్‌ఛార్జులు ఓటు పరిశీలన నిరంతరం చేయాలని, అవసరమైతే ప్రతినెలా బిఎల్వోను సంప్రదించి మార్పులు, చేర్పుల జాబితా తీసుకోవాలని సూచించారు. బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించని గ్రామాలలో క్లస్టర్ ఇన్‌ఛార్జులు బాధ్యత తీసుకుని పూర్తి చేయాలని కోరారు. జగన్‌రెడ్డి పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలైందని, రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో ఉందని పేర్కొన్నారు. వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌లో 30 శాతం మాత్రమే ఖర్చుపెడుతున్నారని విమర్శించారు. ధాన్యానికి మద్దతు ధర లభించడం లేదన్నారు. నాడు రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్తు ప్రవేశపెడితే నేడు జగన్‌రెడ్డి ఆ పథకానికి మంగళం పాడుతూ మోటర్లకు మీటర్లు పెడుతున్నాడని విమర్శించారు. రైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా మారాయి. సూక్ష్మపోషకాలు మేం ఉచితంగా ఇస్తే.. వైసిపి ప్రభుత్వం ఆపేసింది. తన మేనిఫెస్టోను బైబిల్‌గా, గీతగా, ఖురాన్‌గా భావిస్తానని చెప్పిన జగన్.. వైసీపీ మేనిఫెస్టోలోని పథకాలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు.

అంబేద్కర్, ఎన్‌టిఆర్ విగ్రహాలకు నివాళి అర్పిస్తున్న గొట్టిపాటి రవికుమార్ తదితరులు

రోడ్డు ప్రమాదాలు తగ్గించాం

బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-పంగులూరు

జాతీయ రహదారిపై యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉండేవని, ఇటీవల కాలంలో ప్రత్యేక చర్యల వలన, ఆ సంఖ్యను క్రమేపీ తగ్గించామని బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ అన్నారు. బుధవారం మండలంలోని రేణింగివరంలోని పోలీస్ స్టేషన్లో ఆయన వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతూ, అనేకమంది చనిపోవడం, గాయాలు పాలుకావడం జరిగేదని, అనేక కుటుంబాలు ఈ ప్రమాదాల కారణంగా చిన్నాభిన్నమయ్యా యని అన్నారు. ఇటీవల కాలంలో పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం వలన, యాక్సిడెంట్ల సంఖ్య గణనీయంగా తగ్గించగలిగామని చెప్పారు. ఐదో నెంబర్ జాతీయ రహదారికి, బెంగుళూరు నుంచి విజయవాడ వరకు నిర్మించే 16వ నెంబరు జాతీయ రహదారి కూడా, ముప్పవరం సమీపంలో కలవడం వలన, ఈ రోడ్డుకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడిందని అన్నారు. ట్రాఫిక్ కూడా భవిష్యత్తులో ఎక్కువయ్యే అవకాశం ఉందని, అందువలన ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సోలార్ పంప్ సెట్లు సంబంధించి, ఈ ప్రాంతంలో ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయని, ఈ దొంగతనాల వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని, వాటి నివారణకు ప్రత్యేక టీమును ఏర్పాటు చేశామని చెప్పారు. వార్షిక తనిఖీ నిర్వహించడానికి వచ్చినట్లు ఎస్‌పి తెలిపారు. అంతకుముందు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఎస్‌పి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం సచివాలయాల్లో పనిచేసే మహిళా కానిస్టేబుల్స్‌తో సమావేశమయ్యారు. తరువాత పోలీసు రికార్డులను పరిశీలించి, స్టేషన్లో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్‌పి శ్రీకాంత్, అద్దంకి రూరల్ సీఐ రోశయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ అలహరి శ్రీనివాసరావు, రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు, స్టేషన్ సిబ్బంది, మండలంలోని సచివాలయాల్లో పనిచేసే మహిళ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

రేణింగవరం పోలీస్ స్టేషన్లో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

'బాపట్ల'కు మూడు ఫిషింగ్ హబ్‌లు

జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ పి సురేష్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో మత్స్య ఉత్పత్తుల వినియోగం పెంచడం కోసం ఫిష్ ఆంధ్ర బ్రాండ్ ద్వారా జిల్లాకు మూడు ఫిషింగ్ హబ్‌లు, 276 మినీ ఫిషింగ్ హబ్‌లను ప్రభుత్వం మంజూరు చేసిందని జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ పి సురేష్ తెలిపారు. ఈ పథకం ద్వారా రూ.లక్ష నుంచి రూ.50 లక్షల వరకు షాపు పెట్టుకునేందుకు ప్రభుత్వ రాయితీతో కూడిన రుణం లభిస్తుందని తెలిపారు. షాపులు పెట్టుకునే వారందరికీ 40 నుంచి 60 శాతం వరకు రాయితీ ఇస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారుని వాటా కింద యూనిట్ ఖరీదులో 10 నుంచి 15 శాతం చెల్లించాలి. మత్స్య ఉత్పత్తుల అమ్మకాల పట్ల ఆసక్తి ఉన్న వారు ఎవరైనా ఈ యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. జిల్లాలో ఫిషింగ్ హబ్‌లు, మినీ ఫిషింగ్ హబ్‌ల ఏర్పాటు కోసం కావలసిన స్థలాలను గుర్తించనున్నట్లు తెలిపారు. జిల్లాలో విస్తృతంగా యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆక్వా రైతులకు కనీస మద్దతు ధర కల్పించే చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో 74 కిలోమీటర్ల మేర సముద్రతీరం ఉందని, 56 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. జిల్లాలో అన్ని రకాల బోట్లు కలపి 3,250 వరకు ఉన్నాయి.విస్తృతంగా వేట సాగిస్తూ మత్స్య సంపద బాగా లభిస్తున్నప్పటికి దేశం లోని ఇతర ప్రాంతాలతో పోల్చి చూస్తే సగటు చేపల వినియోగం మన దగ్గర చాలా తక్కువగా ఉంది. మంచి పోషక విలువలు కలిగిన చేపలు, రొయ్యల వినియోగాన్ని పెంచేందుకోసం కొన్ని ప్రాంతాలకే పరిమితం అయిన మత్స్య సంపదను ప్రజలకు మరింత చేరువ చేసే చర్యల్లో భాగంగా బాపట్ల జిల్లాలో ఫిష్ ఆంధ్రా బ్రాండ్ పేరుతో రిటైల్ షాపుల ఏర్పాటుకు సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వనున్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాలలో ఉన్న మత్స్యకార మహిళలతో పాటు, నిరుద్యోగ యువతకు రుణాలు ఇస్తారు. ఆక్వా ఉత్పత్తులు పెరుగుతున్న క్రమంలో చేపలను రవాణా చేయడానికి వీలుగా ఆక్వా హబ్‌లలో ఆక్సిజన్ ప్లాంట్‌లు, కూలింగ్ సౌకర్యాలన్నీ కల్పిస్తారు. ఆక్వా హబ్‌ల నుంచి మార్కెట్‌లకు చేపలను రవాణా చేసేందుకు ఐస్ బాక్స్ వ్యాన్‌లు అందుబాటులోకి తెస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్ తెలిపారు.

ఫిష్ ఆంధ్రా బ్రాండ్ ఉత్పత్తుల అమ్మకాల కోసం రూపొందించిన నమూనా షాపులు (ఇన్‌సెట్‌లో) జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్

భావితరాల అభివృద్ధి కోసమే మూడు రాజధానులు

- ప్రాంతీయ అసమానతలు తొలగించాలన్నదే జగన్ ఉద్దేశం
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున వెల్లడి
- వికేంద్రీకరణకు మద్దతుగా ఒంగోలులో సభ, మానవహారం


మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రాంతీయ అసమానతలు లేకుండా భావితరాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. వైసిపి ఆధ్వర్యంలో వికేంద్రీకరణకు మద్దతుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం సభ నిర్వహించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడారు. గతంలో రాజధానిపేర హైదరాబాద్‌ను మాత్రమే అభివృద్ధి చేసినందున రాష్ట్రంలో మరెక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. ఆ పొరబాటు ఇకమీదట జరగకూడదనే వైసిపి మూడు ప్రాంతాల సమాన అభివృద్ధి కోసం మూడు రాజధానులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందన్నారు. చంద్రబాబుకు దమ్ముంటే అమరావతే రాజధానిగా ఉండాలని కర్నూలు, వైజాగ్‌కు వెళ్లి చెప్పాలని సూచించారు. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అమరావతి రాజధాని పేర అధికారంలో ఉన్న ఐదేళ్లలో చంద్రబాబు నాయుడు గ్రాఫిక్స్ చేసి గొప్పలు చెప్పారని చెప్పారు. ఐదేళ్లలో అక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. వైజాగ్‌తోపాటు అమరావతి, కర్నూలును కూడా సమాంతరంగా అభివృద్ధి చేయాలనేదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన అని చెప్పారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేసి ప్రజలకు ప్రభుత్వ పాలన చేరువచేశారని తెలిపారు. రాష్ట్రానికి మూడు రాజధానులు అవసరం ఉందన్నారు. . అనంతరం చర్చిసెంటర్‌లో వికేంద్రీకరణకు మద్దతుగా మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, వైసిపి బిసిసెల్ జిల్లా అధ్యక్షుడు కఠారి శంకర్, యువజన విభాగం అధ్యక్షుడు గంటా రాము, నాయకులు బొమ్మినేని మురళి, నరాల రమణారెడ్డి, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు,కార్పొరేటర్‌లు, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

మార్కాపురం : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో వికేంద్రీకరణలో భాగంగా అమరావతి శాసనసభ రాజధానిగా, విశాఖపట్నం పరిపాలన రాజధానిగా, కర్నూలు న్యాయ రాజధానిగా కొనసాగించాలనుకుంటున్నారని, అన్ని ప్రాంతాల వారికి అనుకూలంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిద్దామని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో 'వికేంద్రీకరణకే మా మద్దతు' పేరుతో బుధవారం సభ నిర్వహించారు. ఈ సభకు మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయిన మనం ఎంతగానో నష్టపోయామన్నారు. విభజనకు ముందు వరకు ఉమ్మడి రాజధాని హైదరాబాద్ ఒక్కటే అభివృద్ధి జరిగిందన్నారు. మరోసారి ఇలా జరగకూడదనే ఉద్దేశ్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వికేంద్రీకరణ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. సభలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, ఎంపిపిలు పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మోరబోయిన మురళీ కృష్ణ, మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ అలీభేగ్, పత్తి వెంగన్న, వైసిపి మార్కాపురం మండల కన్వీనర్ బొగ్గు రవిచెన్నారెడ్డి, తర్లుపాడు మండల వైసిపి కన్వీనర్ మరారి వెంకటేశ్వర్లు, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ బొగ్గరపు శేషగిరిరావు, బిసి నాయకులు పిఎల్‌పి యాదవ్ , సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: శ్రీబాగ్ ఒప్పందానికి 85 ఏళ్లు పూరైన సందర్భంగా మూడు రాజధానులకు మద్దతుగా వైసిపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తొలుత వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్ని ప్రాంతాల సమాగ్రాభివృద్ధికి సిఎం జగన్ చేస్తున్న ప్రయత్నానికి అందరం తోడు నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, సర్పంచి రామావత్ అరుణాబాయి, అధికార ప్రతినిధి నర్రెడ్డి వెంకటరెడ్డి, నాయకులు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సన్నెపోగు విజయకుమార్ పాల్గొన్నారు.

శింగరాయకొండ : వికేంద్రీకరణకు ప్రజలంతా మద్దతివ్వాలని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కందుకూరు రోడ్డు వద్ద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు హైదరాబాద్‌ను అభివద్ధి చేసి మిగతా ప్రాంతాలను వదిలేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని ప్రాంతాల అభివద్ధి చెందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి మూడు రాజధానులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కట్ట శోభారాణి మార్కెట్ కమిటీ చైర్మన్ రాపూరి ప్రభావతి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, వైఎస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి, నాయకులు యన్నాబత్తుల వెంకటేశ్వరరావు, పామర్తి మాధవరావు, హరిబాబు, పుట్టా వెంకటరావు పాల్గొన్నారు.

నాయకుల మధ్య రచ్చ.

వికేంద్రీకరణకు మద్దతుగా జరుగుతున్న సభ వద్ద ఇద్దరు వైసిపి నాయకులు మధ్య రచ్చ జరిగింది. టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు గూడూరు రవీంద్రబాబు తనను వేదికపైకి ఆహ్వానించలేదని సభ నిర్వహిస్తున్న వైస్ ఎంపిపిబ సామంతుల రవికుమార్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరువురి మధ్య కాసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం వరికూటి అశోక్‌బాబు ఇరువురిని మందలించడంతో వివాదం సద్దుమణిగింది. సోమరాజుపల్లి మాజీ సర్పంచి పసుపులేటి శ్రీనివాసరావు కూడా సభా ప్రాంగణంలో మైకు పట్టి ఆగ్రహం వ్యక్తం వేశారు. వైసిపి నాయకుల మధ్య అంతర్గత విభేదాలున్నట్లు బహిర్గతమైంది

సంతనూతల పాడు రూరల్ : వికేంద్రీకరణ అందరూ మద్దతు తెలపాని ఎమ్మెల్యే సుధాకర్ బాబు పేర్కొన్నారు. వికేంద్రీకరకు మద్దతుగా బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రం అంతా ఒకేసారీ అభివద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎఎంసి చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు, చీమకుర్తి జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి విజయ, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్ రావు

రాష్ట్రంలో సైకో పాలన

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్‌రావు

గిద్దలూరు : రాష్ట్రలో సైకో పాలన సాగుతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. స్థానిక చీతిరాల కల్యాణ మండపంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి అధ్యక్షతన ఆర్‌టిఎస్ (రియల్ టైమ్ స్ట్రాటజీ)పై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఎస్ ట్రైనర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు అంశాలను ఆర్‌టిఎస్ ట్రైనర్స్ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులకు వివ రించారు. అనంతరం దామచర్ల మాట్లాడుతూ జగన్‌రెడ్డి అధికారం లోకి వచ్చిన నాటి నుంచి దోపిడీ చేయటమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. సంక్షేమ పాలన అందిస్తానని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి నేడు భూ కబ్జాలతో పాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి గిద్దలూరు నియోజక వర్గ అభ్యర్థిగా ముత్తుముల అశోక్‌రెడ్డి పోటీ చేస్తారని తెలిపారు. ఆయన గెలుపునకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో టిడిపి మండలాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ, పార్లమెంట్ కమిటీ, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్, ఎంపిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపిపిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

టిడిపి అధికారంలోకి వస్తే

మార్కాపురం జిల్లా ఏర్పాటు తథ్యం

టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి

మార్కాపురం : టిడిపి అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా ఏర్పాటు తథ్యమని టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తెలిపారు. పశ్చిమ ప్రాంతాన్ని కలుపుతూ మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని తాను పెద్ద ఉద్యమాన్ని నడిపారు. మార్కాపురం జిల్లా కోసం ఆమరణ నిరాహారదీక్షను సైతం చేపట్టారు. ఆమరణ దీక్ష మూడో రోజున పోలీసులు దీక్షను భగ్నం చేశారు. అనంతరం దేవాలయం-అమరావతి పేరుతో మార్కాపురం జిల్లా సాధన సమితి పేరుతో పార్టీలకు అతీతంగా సైకిల్ యాత్రకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం మాత్రం సైకిల్ యాత్రను సాగనివ్వకుండా అడ్డుపడింది. పోలీస్‌లు అరెస్టులు కొనసాగించారు. మొత్తంగా మార్కాపురం జిల్లా ఉద్యమం అఖిలపక్ష పార్టీలన్నీ కలిసి నిర్వహించినా కందుల నారాయణరెడ్డికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. మార్కాపురం ప్రాంతంలో వెలుగొండ ప్రాజెక్టు రెండో సొరంగ మార్గం కోసం చేపట్టిన పాదయాత్రతో ప్రత్యేక గుర్తింపు పొందారు. తాజాగా మార్కాపురం జిల్లా సాధన సమితి పేరుతో 'మార్కాపురం జిల్లా' ఏర్పాటు చేయాలని జనంలో నిలిచారు. రాజకీయ పార్టీ ఏదైనా విజయం సాధించాలంటే ఆ పార్టీలో క్యాడర్ ఉత్సాహంగా ఉండాలి. అప్పుడే ప్రత్యర్థి రాజకీయ పార్టీని ఎదుర్కొనే విధంగా పార్టీ క్యాడర్ జనంలో పనిచేయగలదు.

టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇప్పుడదే చేస్తున్నారు. టిడిపి నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎప్పుడు.. ఎక్కడ.. ఎలాంటి సమస్య ఎదురైనా అండగా ఉంటూ కందుల కదం తొక్కుతూ టిడిపి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ మార్కాపురం నియోజకవర్గంలో కందుల నారాయణరెడ్డి నిత్యం జనంలో ఉంటున్నారు. మార్కాపురం పట్టణంలో నమస్తే మార్కాపురం పేరుతో ఇంటింటినీ తడుతున్నారు. అక్కడి ప్రజలతో మాట్లాడుతున్నారు. జనంలో మాటా మాటా కలుపుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం కోసం సహకరించాలని కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ బాడుడే బాదుడు పేరుతో చేపట్టిన కార్యక్రమాల్లో వైసిపి వైఫల్యాలను ఎండగడుతూ ముందుకు సాగుతున్నారు. మార్కాపురంలో వైసిపిని ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు కందులకే ఉన్నాయని మరింతగా ఆ పార్టీ అధిష్టానం కూడా కందులను ప్రోత్సహిస్తోంది. కందుల నారాయణరెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు కూడా ఆ పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపుతున్నాయి.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

ఇష్టపడి చదివితే అద్భుత ఫలితాలు

పేస్‌లో పాలి టెక్ ఫెస్ట్ ప్రారంభోత్సవంలో ఎంపీ మాగుంట

టంగుటూరు : విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో క్రమశిక్షణ, ఇష్టంతో చదివితే అద్భుత ఫలితాలు సాధించవచ్చునని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి దిశా నిర్దేశం చేశారు. మండల పరిధిలోని వల్లూరు సమీపంలోని పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్ మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రీజనల్ పాలిటెక్ - ఫెస్ట్ 2022ను ఎంపీ మాగుంట బుధవారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులలోని వ్యక్తిగత నైపుణ్యాన్ని గుర్తించి వెలికితీసేందుకు కషి చేస్తున్న పేస్ కళాశాల యాజమాన్యాన్ని ఎంపీ అభినందించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పలు ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించి వాటి పనితీరుపై విద్యార్థులతో మాట్లాడిన ఎంపీ మాగుంట వారికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రభుత్వ పాలిటెక్నిక్, పేస్ కళాశాల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్స్ శివ ప్రసాద్, కోటిరెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌మూర్తి, ఎఠ రమణబాబు, అడ్మిషన్స్ డైరెక్టర్ వీరాంజనేయులు పాల్గొన్నారు.

లబ్దిదారులతో మాట్లాడుతున్న వరికూటి

గిరిజనులకు అండగా ఉంటా

వరికూటి అశోక్ బాబు

ప్రజాశక్తి-శింగరాయకొండ

గిరిజన కుటుంబాలకు అండగా ఉంటామని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ పంచాయతీలోని తాతయ్య కాలనీ, అయ్యప్ప నగర్, మల్లికార్జున్ నగర్ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వల్లూరు రాజ్యలక్ష్మి, ఎంపిటిసి కత్తి ఝాన్సీ , గాలి నరసింహారావు, గాలి బాలాజీ తాతయ్య, వైసిపి కన్వీనర్ తంద్ర రామ్మూర్తి , కార్యదర్శి సింగరాజు మారుతిబాబు , వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి పాల్గొన్నారు.

మట్టి మాఫియాను అధికారులు అరికట్టాలి

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని అనేక ప్రాంతాలలో అక్రమంగా మట్టి, ఇసుక మాఫియాలు ఎక్కువ అయ్యాయని వాటిని అరికట్టాలని కాంగ్రెస్‌పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్లూరి కొండారెడ్డి కోరారు. మండల పరిధిలోని వెంకటాచలంపల్లి కొండవద్ద అక్రమ మట్టి తవ్వకాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది అవినీతికి ప్పాలడుతూ అక్రమ మట్టి తవ్వకాలను పట్టించుకోవడం లేదని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మట్టిమాఫియాను అరికట్టాలని ఆయన కోరారు.

వినిడికి యంత్రం అందజేత

మద్దిపాడు : మండల పరిధిలోని ఇనమన మెళ్లూరు గ్రామానికి చెందిన సుబ్బారావు అనే వ్యక్తి వినిడిలోపంతో బాధపడుతున్నాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న ఎంపిపి ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి తన సొంత నిధులతో బుధవారం వినిడికి యంత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇనమనమెళ్లూరు ఎంపిటిసి కోటిరెడ్డి, ఘడియపూడి ఎంపిటిసి పైనం ప్రభాకర్ పాల్గొన్నారు.

కందుకూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ మొండి వైఖరిని నిరసిస్తూ

ముండ్లమూరి వారిపాలెం విద్యార్థుల ధర్నా

బస్సును అడ్డుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు

ప్రజాశక్తి-పొన్నలూరు

కందుకూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ మొండి వైఖరిని నిరసిస్తూ మండల పరిధిలోని ముండ్లమూరి వారిపాలెం విద్యార్థులు బుధవారం ధర్నా నిర్వహించారు. ముండ్లమూరివారిపాలె హైస్కూల్‌కు చుట్టుపక్కల ఐదు గ్రామాలకు చెందిన విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారు. సుమారు 80 మంది విద్యార్థులు ప్రతిరోజు హైస్కూల్‌కు వస్తారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సమయానికి పాఠశాలకు హాజరుకాలేక పోతున్నారు.

ధర్నా చేస్తున్న విద్యార్థుల దృశ్యం

గతేడాది బస్సు సౌకర్యం ఉండటంతో విద్యార్థులకు సౌకర్యంగా ఉండేది. ఈ ఏడాది బస్సు సౌకర్యం లేక విద్యార్థులకు సరైన సమయానికి పాఠశాలకు వెళ్లలేక పోతున్నారు. దీంతో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారు. సరైన సమయానికి బస్సును కల్పిస్తామని ఆర్‌టిసి అధికారులు చెప్పడంతో 80 మంది విద్యార్థులు బస్సు పాస్‌లు తీసుకున్నారు. ఈ విషయమై విద్యార్థుల తల్లిదండ్రులు బస్ డిపో మేనేజర్‌కు ప్రధానోపాధ్యాయులు బి.మాధవరావు అర్జీ అందజేశారు. గ్రామస్తులు కూడా విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి డిపో మేనేజర్ వద్ద మొర పెట్టుకున్నారు. అయినప్పటికీ డిపో మేనేజర్ స్పందించ లేదు. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కందుకూరు నుంచి చెరుకూరు గ్రామానికి సాయంత్రం సమయం వచ్చే బస్సు ముండ్లమూరివారిపాలెంకు 4:30 గంటల వరకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరారు.

జిల్లా స్థాయి ఫుట్‌బాల్‌కు

దొనకొండ క్రీడాకారుడు

ప్రజాశక్తి - దొనకొండ

జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు దొనకొండకు చెందిన షేక్. షౌకత్ ఎంపికయ్యాడు. జిల్లా కేంద్రం ఒంగోలులోని ఎన్‌పిజి మైదానంలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో దొనకొండ నుంచి సెయింట్ ఆంటోనీస్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జట్టు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దొనకొండ క్రీడాకారుడు షేక్.షౌకత్‌ను నిర్వాహకులు జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సెయింట్ ఆంటోనీస్ అసోసియేషన్ సభ్యులు చిల్లకూరి అజయ్, గోపాజీ స్టీవన్, సహా క్రీడాకారులు, పట్టణ ప్రజలు షౌకత్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

షౌకత్

రేపు మండల స్థాయి చెకుముకి పరీక్ష

ప్రజాశక్తి-తర్లుపాడు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 18వ తేదిన జెవివి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించనున్నట్లు జెవివి మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.రాజయ్య, పి.కోటిమోహన్, జిల్లా కార్యదర్శి ఎస్ఎండి రఫిలు బుధవారం తెలిపారు. ఈ పరీక్షలలకు 8,9,10వ తరగతి విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం పొందినవారు పాల్గొంటారన్నారు. తర్లుపాడు మండల పరిధిలోని 8 ఉన్నత పాఠశాలల నుండి 8 టీమ్‌ల నుండి24 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతారన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

రోశయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-పామూరు

సిపిఎం పామూరు మండల కార్యదర్శి కొమ్మాలపాటి మాల్యాద్రి తండ్రి కొమ్మాలపాటి రోశయ్య మృతి వారికి కుటుంబానికి తీరని లోటని సిపిఎం జిల్లా నాయకులు ఊసా వెంకటేశ్వర్లు తెలిపారు. గుండెపోటుతో మృతి చెందిన రోశయ్య మృతదేహానికి సిపిఎం, టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిచారు. కుటుంబ సభ్యులను పరా మర్శించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, బడుగు వెంకటేశ్వర్లు, శంకర్, బత్తుల నాగేశ్వరరావు, గౌస్‌బాష, షేక్ రఫీ, టిడిపి నాయకులు బొల్లా మాల్యాద్రి చౌదరి, ఎం. రమణయ్య, వీం బాబు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎస్‌డి.షమీ, ఐద్వా పట్టణ అధ్యక్షురాలు భానుమతి, మదారమ్మ, అంజిలి ఉన్నారు.

పంచాయతీ అభివృద్ధికి కృషి : సర్పంచి

ప్రజాశక్తి-పొదిలి

గ్రామ పంచాయతీ అభివృద్ధికి తగిన ప్రణాళికలతో కృషి చేస్తున్నట్లు కుంచేపల్లి సర్పంచి వరికుంట్ల కాంతమ్మ తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో కాంతమ్మ అధ్యక్షతన పంచాయతీ అభివద్ధిపై బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం, ఇతర మౌళిక వసతులు, మంచినీటి వసతి కొరతలేకుండా చూస్తున్నామన్నారు. కుంచేపల్లి, ఉన్నగురవాయపాలెం, ఇతర కాలనీల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, ఎ వార్డు సభ్యులు, వరికుంట్ల అనిల్, ఎర్రగుంట్ల ఏసు పాల్గొన్నారు.

రైతుల ప్రయోజనాలే లక్ష్యం : సొసైటీ జిల్లా అధికారి

టంగుటూరు : గ్రామీణ ప్రాంత రైతులకు పంట రుణాలు తదితర ప్రయోజనాలను చేకూర్చడమే సహకార బ్యాంకు లక్ష్యమని సహకార సొసైటీ జిల్లా అధికారి పోలిశెట్టి రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద 69వ వారోత్సవాలను పురస్కరించుకొని సహకార సొసైటీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిసిఓ మాట్లాడుతూ రైతులకు పిఎసిఎస్ ద్వారా లభించే పంట రుణ సదుపాయం, పెట్టుబడి, బంగారు ఆభరణాల ద్వారా రుణ సహాయం, వడ్డీరేట్లు, డిపాజిట్లు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట ఋణాలకు సంబంధించి రూ లక్ష లోపు తీసుకునే రైతులకు వడ్డీ రహిత రుణాలను అందజేయాలని చెప్పారు. ఈ సందర్భంగా సహకార సొసైటీ లక్ష్యాలు, బ్యాంకు ద్వారా రైతులకు ఒనగూరే సదుపాయాలను సొసైటీ అధికా రులు వివరించారు. అనంతరం సొసైటీ డైరెక్టర్ ఉప్పల పాటి నాగరాజు, జిల్లా అధికారులను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కో ఆపరేటివ్ సొసైటీ రిజిస్ట్రార్ కె వి సుబ్బారావు, శిక్షణ రిజిస్ట్రార్ కనక దుర్గా రెడ్డి, పీడీసీసీ బ్యాంకు మేనేజర్ జిఎస్ విఆర్ ప్రసాద్, సొసై టీ సీఈఓ డి శ్రీనివాసులు, అనంతవరం సర్పంచి ఉప్పల పాటి శివరామరాజు, ఎంపిటిసి కసుకుర్తి కోటేశ్వ రరావు, సిబ్బంది ఎస్ రవికుమార్, మేడిద పద్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిసిఓ రాజశేఖర్

యర్రగొండపాలెం : రైతు శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయమని యర్రగొండపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ మేడం వెంకటరెడ్డి తెలిపారు. 69వ అఖిల భారత సహకార వారోత్సవాలు సందర్భంగా స్థానిక సొసైటీ బ్యాంకు ఎదుట బుధవారం జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సం ఘాల ద్వారా పంటలను కొనుగోలు చేస్తూ, ఎరువులను విక్ర యిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో యర్రగొండపాలెం సొసైటీ పర్సన్ గూడా వెంకట రెడ్డి, రమణారెడ్డి, బ్యాంక్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి - యర్రగొండపాలెం :

మండలంలోని వివిధ గ్రామాల్లో ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీ ల్దారు కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తుల కబంద హస్తాల్లో ఉన్నాయన్నారు. ఆ భూములను వెంటనే స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దారు కార్యాలయ సూపరింటిండెంట్ గోపాలుని లక్ష్మీ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రంలో నాయకులు దండా బాదర్‌రెడ్డి, టంగుటూరి సత్యనారాయణ, షేక్ ఖాసిం, భూమని వెంకటేశం, మండ్లి గురవయ్య, శ్రీనివాసరావు, ప్రసాదు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి

- జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్

ఒంగోలు కలెక్టరేట్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఈ నెల 18న జిల్లా వ్యాప్తంగా మండల, పట్టణ స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించనున్నట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. జయప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 28న జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమా న్యాల ఉన్నత పాఠశాలల్లోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్స్ పరీక్షలు నిర్వహించామన్నారు. పాఠశాల స్థాయి పరీక్షలలో ప్రతి తరగతిలోనూ మొదటిస్థానం పొందిన ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి, ఆ ముగ్గురు విద్యార్థుల జట్టును ఆ పాఠశాల జట్టుగా ఈనెల 18న జరుగనున్న మండల, పట్టణ స్థాయి చెకుముకి సంబరాలకు పంపాలన్నారు. మండల, పట్టణ స్థాయిలో ఈనెల 18న, జిల్లాస్థాయిలో డిసెంబర్ 11న, రాష్ట్రస్థాయిలో 2023 జనవరి 7,8 తేదీల్లో చెకుముకి పరీక్షలు నిర్వహిం చనున్న ట్లు ఆయన తెలిపారు. చిన్ననాటి నుంచే విద్యార్థులకు మూఢనమ్మకాల నిర్మూలన పట్ల అవగాహన కల్పించేం దుకు, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు జెవివి కృషి చేస్తోందన్నారు. శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జెవివి నిర్వహిస్తున్న ఈ చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేసేందుకు తగిన సహాయ సహకారాలు అందించాలని ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాధికారులు, జెవివి కార్యకర్తలను ఆయన కోరారు.

అటవీ హక్కుల చట్ట సవరణ వద్దు

యర్రగొండపాలెం: సిపిఎం పోరాట ఫలితంగా గతంలో ఇచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం సవరణ చేసేందుకు చూడడం దుర్మార్గమని సిపిఎం జిల్లా నాయకులు గాలి వెంకటరామిరెడ్డి ఆరోపించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో అటవీ హక్కుల చట్టం సవరణ బిల్లు ప్రతులను బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లక్షలాది అటవీ భూములను అంబానీ, ఆదానీలకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పాత బిల్లును సవరణ చేస్తే గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బిల్లును వెంటనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దండా బాదర్‌రెడ్డి, టంగుటూరి సత్యనారా యణ, షేక్ ఖాసిం, భూమని వెంకటేశం, మండ్లి గురవయ్య, శ్రీనివాసరావు, ప్రసాదు, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

ఎన్ఆర్‌జిఎస్ నిధులతో

పశువుల షెడ్లు నిర్మించాలి

-మంత్రి అప్పలరాజుకు బొట్లా రామారావు వినతి

ఒంగోలు సబర్బన్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 90 శాతం, రైతుల వాటా10 శాతంతో పశువుల షెడ్ల ని ర్మాణానికి చర్య లు తీసుకోవా లని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సిదిరి అప్పలరాజుకు అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర శతాబ్ది ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బొట్లా రామారావు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో బుధవారం మంత్రిని కలిసి ఈమేరకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ ఎన్ఎస్‌డిపి నిధులు కేంద్రం నుంచి తీసుకొచ్చి దానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత నిధులు కలిపి గొర్రెల యూనిట్లను 75 శాతం రాయితీతో మంజూరు చేయాలని కోరారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా పశు పోషకులకు రాయితీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. వర్షాకాలంలో పశువుల వ్యాధుల నివారణకు ముందు జాగ్రత్తగా పశువైద్య శిబిరాలు నిర్వహించి, పశు వైద్యులను అప్రమత్తం చేయాలని కోరారు. సరిపడా పశువుల మందులను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కేంద్రంమైన ఒంగోలులో గొర్రెల సంతలేక గొర్రెల పోషకులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం గొర్రెల సంతను ఏర్పాటు చేసి గొర్రెలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పశు నష్ట పరిహారాన్ని 30 రోజులలోపు చెల్లించేలా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం బూరేపల్లికి చెందిన కన్నెబోయిన నాగయ్య గొర్రెలు గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌లోని పరిశ్రమల యజమానులు నిర్లక్ష్యంగా బయటకు వదిలిన విషపూరిత కలుషిత నీరు తాగి చనిపోయినట్లు తెలిపారు. చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు. ఈ సమస్యల పట్ల మంత్రి సానుకూలంగా స్పందించినట్లు బొట్లా రామారావు తెలిపారు.

మంత్రితో బొట్ల రామారావు

పచ్చాకు ముఠా కూలీలకు రక్షణ కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపు

ప్రజాశక్తి-కొండపి

జిల్లాలో పనిచేస్తున్న పచ్చాకు ముఠాకూలీలకు రక్షణ కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు కోరారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో పచ్చాకు ముఠా కూలీలు, మేస్త్రీలు, టోకర్లు,డ్రైవర్లతో అంగలకుర్తి బ్రహ్మయ్య అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచంలో బ్రెజిల్ తర్వాత భారత దేశంలో అత్యధిక పొగాకు ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో 130 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి అవుతుండగా సుమారు 100 మిలియన్ కేజీల పైగా ప్రకాశం జిల్లాలోనే ఉత్పత్తి అవుతుందన్నారు. పొగాకు ఉత్పత్తిపై ఆధారపడి దేశంలో నాలుగున్నర కోట్ల మంది జీవిస్తున్నట్లు తెలిపారు. అందులో 60 లక్షల మంది రైతులు ఉండగా 2 కోట్ల మంది కూలీలు ఉన్నట్లు తెలిపారు. వీరి శ్రమ ద్వారా ఉత్పత్తి అవుతన్న పొగాకు ప్రపంచంలోని 100 దేశాలకు ఎగుమతి

మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

అవుతుందన్నారు. ఈ ఎగుమతి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి రూ.6,500 కోట్ల రూపాయలు ఎగుమతి సుంకం గానూ, రూ.3,500 కోట్లు విదేశీ ద్రవ్యం రూపంలో ఆదాయంగా వస్తున్నట్లు తెలిపారు.దేశంలో పొగాకు ఉత్పత్తులు అమ్మకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.54వేల కోట్ల రూపాయలు అమ్మకం పన్ను రూపంలో ఆదాయంగా వస్తుందని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున ఆదాయం రావాడానికి కారణమైన రైతులు, కూలీల గురించి పొగాకు బోర్డు, ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పొగాకు ముఠా కూలీలకు ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం వేతనాలు ఇవ్వకుండా కొందరు ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా ఒప్పంద పత్రాలు రాసుకోవాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కెజె. మస్తాన్ మాట్లాడుతూ పచ్చాకు పనులు చేసేటప్పుడు ప్రమాదాలు జరిగిన సందర్భంలో కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టాలని కోరారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పారాబత్తిన శ్రీనివాసరావు, ముఠా కూలీల మేస్త్రీలు అంగలకుర్తి మల్లికార్జునరావు, లక్కపోగు దావీదు, పి.జక్కరయ్య, జి.పిచ్చయ్య, ఎ.ఆశీర్వాదం, ఎల్.సుధాకర్, తలారి రవి, కొమ్ము బ్రహ్మయ్య జి.వందనం, వై.రూబెన్, అన్నవరపు శేషయ్య, పెరికల ఏసు పాల్గొన్నారు.

బీసీలంతా ఐక్యంగా కలిసి పోరాడాలి

ఎమ్మెల్యే బుర్రా

ప్రజాశక్తి-సిఎస్.పురం

తమ సమస్యల పరిష్కారం కోసం బీసీలంతా ఐక్యంగా కలిసి పోరాడాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా భైరవకోనలో 139 బీసీ కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కనిగిరి నియోజక వర్గంలో 139 బీసీ కులాలు ఉన్నాయని తెలిపారు. ఏదైనా సమస్య వచ్చినపుడు అందరూ ఐక్యంగా కలిసి పోరాటం చేస్తే ఎంతటి సమస్యనైనా పరిష్కారం చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముడమంచు వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, కనిగిరి మున్సిపల్ చైర్మన్ గఫూర్, ఎంపిటిసిలు జాజుల తిరిపాలు, ఎం.గురవయ్య, సర్పంచులు షేక్ బుజ్జి, పందిల్ల ఎల్లయ్య, మాజీ సర్పంచి రమణయ్య, బీసీసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మద్దిరాలపాడులో గడపగడపకూ

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని మద్దిరాలపాడు ఎస్‌సి కాలనీలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్‌బాబు గడపగడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎఎంసి మాజీచైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పేరాల చెన్నకేశవులు, వైసిపి మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షుడు ఇనగంటి రమణారెడ్డి, పిడిసిసి సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పి రంగారావు, ప్రసన్న పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-సింగరాయకొండ

వికలాంగుల సంఘం మండల నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దార వెంకటాద్రి ,ఉపాధ్యక్షుడిగా పుట్ట సీతారామయ్య, కార్యదర్శిగా పాలూరి రామకష్ణ, సంయుక్త కార్యదర్శిగా కారుమంచి వెంకట్రావు ,కోశాధికారిగా ఆవుల రాము ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ తహశీల్దారు ఉషను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తహశీల్దారు నూతన కమిటీని అభినందించారు.

రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి- అర్ధవీడు

రైతుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కషి చేయాలని రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పోరెడ్డి రంగారెడ్డి కోరారు. రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బుధవారము జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. మండలంలోని భూ సమస్యలు పరిష్కరించాలన్నారు అంతేకాకుండా వర్షాధార ప్రాంతమైన అర్ధవీడు మండలంలోని లంజమోటు కొండ ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల పొలాలకు నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

రైతు సంఘం జాతీయ మహా సభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కేరళలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి కోరారు. స్థానిక పుల్లలచెరువు సెంటర్‌లో రైతు సంఘం జెండాను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. పంట నష్టం అంచనాలను వేసి రైతాంగానికి పంట నష్టం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దండా బాదర్‌రెడ్డి, టంగుటూరి సత్యనారాయణ, షేక్

మాట్లాడుతున్న గాలి వెంకటరామిరెడ్డి

ఖాసిం, భూమని వెంకటేశం, మండ్ల గురవయ్య, శ్రీనివాసరావు, ప్రసాదు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొండపి నియోజక వర్గ అభివృద్ధికి కృషి

వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి అశోక్‌బాబు

ప్రజాశక్తి-టంగుటూరు

కొండపి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, పేదలు నివసించే కాలనీలలో మౌళిక వసతులు కల్పించేందుకు తాను కృషి చేస్తున్నట్లు వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. ఇటీవల వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలు స్వీకరించిన అశోక్ బాబు అప్పటి నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పేరుతో నిరంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించేలా అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందే క్రమంలో సాంకేతిక సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఓ పరిష్కార వేదికగా మారింది. గడప గడపకూ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అత్యవసర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షల నిధులను మంజూరు చేస్తోంది. దీంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం మరో రూ. 2 కోట్ల నిధులు కొండపి నియోజకవర్గానికి మంజూరయ్యాయి. తాగునీరు, విద్యుత్ సమస్యలు, సంపూర్ణ పారిశుధ్యం తదితర సమస్యల పరిష్కారానికి పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్ శాఖల సమస్యల పరిష్కారానికి ఈ నిధులను వినియోగించనున్నారు. నియోజకవర్గంలో గడప గడపకూ మన ప్రభుత్వం పూర్తయిన పలు సచివాలయాలకు సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు ఇప్పటికే ఏ పనికి ఎంత ఖర్చవుతుందనే విషయమై ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం సచివాలయానికి రూ. 20 లక్షలతో పాటు ఉపాధి హామీ పథకం నిధులు మొత్తం కలిపి టంగుటూరులో రూ. 2.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. టంగుటూరు పంచాయతీలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రామతీర్థం నీటి నిల్వ కోసం రూ. 50 లక్షలతో సంపు

శంకుస్థాపన చేస్తున్న అశోక్ బాబు

నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వరికూటి అశోక్ బాబు టంగుటూరు –1 సచివాలయం పరిధిలోని పోతుల చెం చయ్య వెస్ట్ కాలనీలో బురద, మురుగు, వర్షపు నీటిలోనే అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజల జీవన విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన అశోక్ బాబు వెస్ట్ కాలనీ అభివృద్ధి పై ప్రత్యేక దష్టి పెట్టారు. ఈ నేపథ్యంలోనే వెస్ట్ కాలనీలోని అన్ని అం తర్గత గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి రూ. 2 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనాలు తయారు చేశారు. తొలుత కాలనీలోని వాటర్ ట్యాంకు నుంచి ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా కొండపి ప్రధాన రోడ్డును కలిపేలా అసంపూర్తిగా ఉన్న సిమెంట్ రోడ్డును రూ.12 లక్షలతో నిర్మించనున్నారు. రూ.40 లక్షలు పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీకే కేటాయించారు. ఈ నిధులతో కాలనీ ప్రారంభంలోని వాటర్ ట్యాంకు ఎదురుగా ఉన్న ఉత్తర, దక్షిణ అంతర్గత రోడ్లు నిర్మించ తలపెట్టారు. రూ.40 లక్షలతో పాటు జిల్లా పరిషత్, మండల పరిషత్ అభివృద్ధి నుంచి మరికొన్ని నిధులను సమీకరించి తొలుత గ్రావెల్‌తో చీమకుర్తి క్రషర్స్ చిప్స్ వేసి వెస్ట్ కాలనీలో అం తర్గత రోడ్లను అభివృద్ధి చేపట్టనున్నట్లు వరికూటి అశోక్‌బాబు తెలిపారు.

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఏడిఏ

తర్లుపాడు : మండలంలోని ఎరువులు, పురుగు మందు షాపుల డీలర్లతో మండల వ్యవసాయ అధికారి ఆర్.చంద్రశేఖర్ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ రమాదేవి మాట్లాడుతూ డీలర్లు విధిగా చట్టప్రకారం వ్యాపారం చేసుకోవాలని సూచించారు. చట్టం ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువుల లైసెన్సు స్టాక్ బోర్డు మరియు ధరల పట్టిక అందరికీ కనబడే విధంగా ప్రదర్శించాలని, వ్యాపారస్తులను ఆదేశించారు.

అల్తాఫ్‌కు ప్రముఖుల ఆశీర్వాదం

చీమకుర్తి: ఆఫిక్ ఎక్స్‌పోర్ట్స్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త షేక్‌అబూసాలేహ కుమారుడు షేక్ అల్తాఫ్, షీరీష్‌ల వివాహవేడుక ఘనంగా జరిగింది. ఇస్లాంపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరెడ్డి, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యేలు బిఎన్ విజయకుమార్, పాలపర్తి డేవిడ్‌రాజు, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లిశివప్రసాదరెడ్డి, టిడిపి జిల్లా నాయకులు పమిడి రమేష్, కాట్రగడ్డరమణయ్య, ఒంగోలు అరవింద్ షుగర్ వైద్యులు డాక్టర్ హనుమంతరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె యస్‌దానీ, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె అహమ్మద్‌బాషా, ముస్లీం యూత్ నాయకులు ఎస్‌కె రఫీ, మున్సిపల్ వైస్‌చైర్మన్ బి వెంకటరెడ్డి, కౌన్సిలర్లు ఎస్‌కెఖాజా, సోమాశేషాద్రి, టిడిపి నాయకులు కందిమళ్ళ గంగాధరరావు, ఎస్‌కెమొహిమిన్, ఎస్‌కె అమానుల్లా, షేక్ హుస్సేన్ ,వైసిపి మండల నాయకులు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, ఎన్ కోటిరెడ్డి (ఎన్‌పిరెస్టారెంట్) పాల్గొన్నారు.

ఎంపిడిఓకు వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

బకాయిలు విడుదల చేయాలి : సిఐటియు

గిద్దలూరు రూరల్ : స్వచ్ఛ భారత్ కార్మికుల 14నెలల జీతాల బకాయిలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం రాచర్ల మండల ఎంపిడిఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్మికులకు 14నెలలుగా జీతాలు చెల్లించలేదన్నారు.గతంలో జీతాలు చెల్లిస్తామన్న అధికారుల హామీ అమలు కాలేదని. వెంటనే జీతాలు చెల్లించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలన్నారు. లేకుంటే నవంబర్ 23వ తేదీ నుంచి కార్మికులు సమ్మెకు సిద్ధం అవుతారని సంఘం నాయకులు బెంజిమెన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు డి.తామస్, బి.నరసింహులు, స్వచ్ఛ భారత్ కార్మిక సంఘం నాయకులు శివ, పార్వతి, సింగరయ్య, బాలస్వామి, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై శిక్షణ

దొనకొండ: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం బాల్యవివాహాల నిర్మూలనపై శిక్షణ కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపిఒ పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలించేందుకు కలిసికట్టుగా పని చేయాలన్నారు. మండలంలో బాల్య వివాహాలు ఎక్కడ జరిగినా కమిటీ సభ్యులు వెంటనే సమాచారం తెలుసుకుని, పెళ్ళి నిలుపుదల చేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఎంపిడిఓ దావూద్ చెప్పారు. తల్లిదండ్రుల స్వార్థం, పేదరికమే ఇవి జరిగేందుకు ప్రధాన కారణాలని ఎంఈఓ సాంబశివరావు అన్నారు. బాల్య వివాహాలు నిర్వహించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎపిఎం వెంకటేశ్వర్లు, ఎపిఒ తగరం దేవయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, వీఆర్‌ఓలు, కార్యదర్శులు, సర్పంచులు, పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి

సమన్వయంతో పనిచేయండి

- సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి
- మంత్రి మేరుగు నాగార్జున
- వికేంద్రీకరణకు మద్దతుగా జడ్‌పి తీర్మానం

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బూచేపల్లి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లా సమగ్రాభివద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమా వేశంలో వివిధ శాఖలపై సమీక్షించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివద్ధి చెందడానికి మూడు రాజధానులు ఏర్పాటు కోసం మంత్రి సూచన మేరకు చైర్‌పర్సన్ వెంకాయమ్మ ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతున్న సిఎం

జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

400 కోట్లు కేటాయించటం గొప్ప విషయం

జిల్లాకు విద్యా సంబంధ మైన అభివద్ధి కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.400 కోట్లకుపైగా కేటాయించడం గొప్ప విషయమని పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం తెలిపారు. వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని, పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కోసం అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరించాలని సూచించారు.

నాడు- నేడులో నాణ్యత ముఖ్యం

నాడు - నేడు పనులలో నాణ్యత ముఖ్యమని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. అవసరాన్ని బట్టి ఆయా పాఠశాలలకు త్వరగా ఉపాధ్యాయులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిఇఒను ఆదేశించారు.

జడ్‌పి బడ్జెట్ ఆమోదం

అనంతరం 2023-24 సంవత్సరపు అంచనా బడ్జెట్‌ను రూ.540, 43,85, 000లతో జడ్‌పి సిఇఒ బి.జాలిరెడ్డి ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు. 2022-23 సవరణ అంచనా రూ.503, 57,86,000 కూడా సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, వివిధ శాఖల అధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

కిమ్స్‌కు 'నాబ్' గుర్తింపు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కిమ్స్ వైద్యశాలకు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ హాస్పటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ (నాబ్) ఐదో ఎడిషన్ గుర్తింపు లభించింది. ఈసందర్భంగా కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపింది. ఇప్పటి వరకు జిల్లాలో అనేక గొప్పగొప్ప వైద్య సేవలు తమ వైద్యశాల ద్వారా అందించినట్లు తెలిపారు. ఇప్పుడు నాబ్ గుర్తింపు ద్వారా మరో మైలురాయిని చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. నాబ్ గుర్తింపు పొందడం వల్ల ప్రజలకు ఇంకా మెరుగైన వైద్యసేవలు అందించేందుకు మంచి అవకాశం తమకు కలిగిందని కిమ్స్ హాస్పటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు, ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కెజఅంకిరెడ్డి, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ టి.శ్రీహ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ల బృందానికి, హాస్పటల్ సిబ్బందికి బుధవారం ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు. వైద్య రంగంలో సుదీర్ఘ అనుభవం, నిష్ణాతులైన వైద్య బృందం, అంకిత భావంతో సేవలందిచే సిబ్బంది, ఎంతటి క్లిష్టమైనా, అత్యవసరమైనా సేవలందించేందుకు కిమ్స్ హాస్పటల్ సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

సమస్యలపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు

అధికారుల ఉదాసీన వైఖరిపై మండిపాటు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజాప్రతినిధులు గళమెత్తారు. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ, హౌసింగ్, ఎపిసిపిడిసిఎల్, విద్యా శాఖ, వ్యవసాయం, వైద్య, ఆరోగ్య శాఖలపై చర్చ జరిగింది. మండలాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారుల నుంచి మౌనమే సమాధానమైంది. సభ్యులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున అధికారులను ఆదేశించారు.

ఇరిగేషన్‌పై ప్రత్యేక సమావేశం జరపాలి

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి

జిల్లాలో ఇరిగేషన్ పరిస్థితులపై ప్రత్యేక సమా వేశం జరపాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జునను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోరారు. తూర్పు ప్రకాశంకు సాగర్ నీళ్ళు అందుతున్నాయని, పశ్చిమ ప్రాంతానికి ఏకైక ఆధారం వెలుగొండ ప్రాజెక్ట్ అని తెలిపారు. ఇరిగేషన్‌పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్ట్‌లకు సంబంధించి ల్యాండ్ ఎక్విజేషన్, కోర్టు కేసులు, ప్రాజెక్ట్‌ల నిర్వహణపై చర్చించాలన్నారు. స్పందించిన మంత్రి త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రాజెక్ట్‌ల నిర్వహణకు నిధులివ్వాలి

చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

జిల్లాలోని ప్రధానమైన 6-7 ప్రాజెక్ట్‌ల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఇన్‌ఛార్జి మంత్రిని కోరారు. జిల్లాలోని ప్రాజెక్ట్‌ల నిర్వహణ సక్రమంగా జరగటం లేదని, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేటు విరిగిపోవటానికి ఇదొక కారణమన్నారు. జల వనరుల శాఖ పనితీరుపై విజయవాడలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చలు జరపాలని ఆయన కోరారు. ప్రాజెక్ట్‌ల నిర్వహణకు నిధులు విడుదల విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్ళాలన్నారు.

చెడ్డ పేరు తెస్తున్న అధికారులు

సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు

అధికారులు చేస్తున్న పనులతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుం దని సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు తెలిపారు. సిఎం ఆకాంక్షలకు వ్యతిరేకంగా అధికారులు పనిచేస్తు న్నారన్నారు. చెక్‌డ్యాంలు నిర్మించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిఎం ఆదేశిస్తుంటే తన నియోజకవర్గంలో 2 చెక్‌డ్యాంలు తిరస్కారానికి గురైన విషయాన్ని చెప్పకపోవటం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

4 నెలలుగా నీళ్ళు రావట్లేదు

చిన్నగంజాం జడ్‌పిటిసి అసోది రాజ్యలక్ష్మి

మండల పరిధిలోని 20 గ్రామాలకు గత 4 నెలలుగా మంచినీళ్ళు రావట్లేదని దీంతో ప్రజలు అల్లాడిపోతున్నారని చిన్నగంజాం జడ్‌పిటిసి అసోది భాగ్యలక్ష్మి ఇన్‌ఛార్జి మంత్రికి ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి 4 నెలలుగా నీళ్ళు రాక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రూ. 23 లక్షల పనులు చెయ్యలేరా మీ లాంటి అధికారులతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. జల జీవన్ మిషన్‌లో డబ్బులు ఉన్నాయని, వెంటనే పనులు మొదలు పెట్టాలని మంత్రి ఆదేశించారు.

మిగులు జలాలు ఇతర ప్రాంతాలకు తరలించాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

రాష్ట్రంలోని ప్రాజెక్ట్‌లో ఉన్న మిగులు జలాలు అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం కోరారు. నెల్లూరు జిల్లా సోమశిల జలాశయంలో భారీ వర్షాలు వచ్చిన సమయంలో 55 టిఎంసిల నీరు నిల్వ ఉంటే ఇటు ప్రకాశం జల్లాకు రాళ్ళపాడు ప్రాజెక్ట్‌కు , శ్రీకాళహస్తికి తరలించలేదన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేటు విరిగి నీళ్ళు సముద్రం పాలయ్యాయని తెలిపారు. ఈ సీజన్‌కి ప్రాజెక్ట్‌ను పూర్తిగా నింపుతారో లేదో అధికారులు సమాధానం చెప్పాలన్నారు.

సంగమేశ్వర ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలి

- పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ మాదాసి వెంకయ్య

కొండపి నియోజక వర్గం లోని సంగమేశ్వర ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య తెలిపారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత సంగమేశ్వర ప్రాజెక్ట్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించారని, ప్రాజెక్ట్ పూర్తయితే 1,000 ఎకరాలకు సాగునీరు, 10 గ్రామాల ప్రజలకు తాగునీరు అందించవచ్చన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలి

గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు

నియోజకవర్గంలో ప్రతిపాదించిన రెండు ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. వెల్లులపాయ- పాపినేనిపల్లిలలో ఎత్తిపోతల పథకాలు ప్రతిపాదించామని, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తయ్యే లోపు వాటిని పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికార వికేంద్రీకరణకు మద్దతుగా జడ్‌పిలో తీర్మానం చేయాలని కోరారు.

గరికపాటి క్షమాపణ చెప్పాలి : ఐద్వా

మాట్లాడుతున్న కంకణాల రమాదేవి

ఒంగోలు కలెక్టరేట్ : మహిళలను కించపరుస్తూ మాట్లాడిన గరికపాటి నరసింహారావు వెంటనే వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి కంకణాలు రమాదేవి డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమ్మి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ గరికపాటి నరసింహారావు ఇటీవల కాలంలో పదేపదే ఆడవాళ్ళ అవయవాలను, ఆధునిక దుస్తులను అసభ్యకరంగా వర్ణిస్తూ చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో మహిళా కమిషన్ జోక్యం చేసుకొని విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలలో మనుధర్మ శాస్త్రం కనిపిస్తుందని, మహిళల అభివద్ధికి ఆటంకం కలిగించే విధంగా ఉందన్నారు. ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతిని ఆమె శరీరాన్ని ఏనుగుతో పోలుస్తూ మహిళ అని చూడకుండా అవహేళన చేయడం నేరమన్నారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకులు యు .రాజ్యలక్ష్మి, ఎన్.మాలతి ,జి .ఆదిలక్ష్మి, కె. లక్ష్మీ ప్రసన్న, ఎస్‌కె.నాగూర్, బి.రాజ్యలక్ష్మి ,కె.రాజేశ్వరి, బి. పద్మ ,కె.అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.